# ప్రజాపాలన

శుక్రవారం,
సెప్టెంబర్ 28-2018
పేజీలు:8

## అమరావతి ఫ్లాస్





కృష్ణా, గుంటూరు , ప్రకాశం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,విశాఖ,విజయనగరం,శ్రీకాకుళం,నెల్లూరు,కర్నూలు,కడప,చిత్తూరు,అనంతపురం


## జగన్‌తో నడిచిన ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి



విజయనగరం, బొబ్బిలి: జిల్లాలో జరుగుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రముఖ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాత కె.అచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఎల్.కోట మండలంలో బుధవారం జరిగిన యాత్రలో వారు జగన్‌తో కలిసి అడుగులు వేశారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర ప్రసార మాధ్యమాల్లో చూసి ముచ్చటపడి జగన్‌ను ఎలాగైనా కలిసి పాదయాత్రలో తాను భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో వచ్చానని చెప్పారు. మూడు వేల కిలోమీటర్లు దాటి పాదయాత్ర చేయడం పట్ల హేట్సాఫ్ చెప్పారు. నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇన్ని వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రజల అండదండలతోనే ఇది సాధ్యమైందని, జగన్ కూడా అంతే సంకల్పంతో ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు.

## విజయవాడలో నిరుద్యోగుల ఆందోళన



విజయవాడ: ఏపీలో 1056 వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని గురువారం విజయవాడలో నిరుద్యోగులు ఆందోళనకు దిగారు. 47 పీఈటీ పోస్టులను భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని నిరసిస్తూ రైల్వే స్టేషన్ నుంచి ధర్నా చౌక్ వరకు నిరుద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు వేలాదిమంది ఆందోళనలో పాల్గొన్నారు. 8 జిల్లాలకు పోస్టులు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఉన్న వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలిపారు. పోలీసులు భారీగా మోహరించి ఆందోళనకారులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. దించేందుకు ప్రయత్నిస్తే దూకేస్తామంటూ ఆందోళనకారులు హెచ్చరించారు.

## చంద్రబాబుపై లక్ష్మీపార్వతి ఫైర్



పెద్దాపురం: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ నాయకురాలు లక్ష్మీ పార్వతి మండిపడ్డారు. పెద్దాపురంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో అవినీతికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ బాబులేనని విమర్శించారు. అభివృద్ధి ఎన్టీఆర్, రాజశేఖర్ రెడ్డి హయాంలోనే జరిగిందని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనుల్లో రూ.37 వేల కోట్లు దారి మళ్లాయని కాగ్ నివేదిక ఇచ్చిందని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో 45 లక్షల హెక్టార్లలో పంట సంవృద్ధిగా సాగితే..చంద్రబాబు హయాంలో 30 లక్షల హెక్టార్లకు వ్యవసాయం పడిపోయిందని వెల్లడించారు.

చంద్రబాబు ఇస్తానన్న కాపు రిజర్వేషన్లు అనేవి కంటి తుడుపు చర్యలేనని వ్యాఖ్యానించారు. చంద్రబాబు హయాంలోనే హత్యా రాజకీయాలు జరిగాయని అన్నారు. 19 మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను హత్య చేయించడం, అక్రమ కేసులు బనాయించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. చంద్రబాబు ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి అమరావతికి పారిపోయి వచ్చారని ఎద్దేవా చేశారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు, ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొని వ్యవసాయం గురించి మాట్లాడతాననటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులలో రూ.12 వేల 350 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అరకు మావోయిస్టుల కాల్పుల ఘటన పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని వ్యాక్యానించారు. ఆంధ్రలో ఉన్న ఇంటెలిజెన్స్‌ను హైదరాబాద్‌లో వాడుకోవడం వల్లే ఇక్కడ మావోయిస్టుల సమాచారం తెలుసుకోవడంలో పోలీసులు విఫలం అయ్యారని విమర్శించారు. రాజధాని నిర్మాణంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని అన్నారు.

## టీడీపీ, వైసీపీ నేతలకు పవన్ వార్నింగ్

ఏలూరు: ప్రజా పోరాట యాత్రలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ దూకుడు పెంచారు. టీడీపీ, వైసీపీ నేతలపై విరుచుకుపడుతున్నారు. బుధవారం దెందులూరు బహిరంగ సభలో పవన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ రోజు ఏకంగా టీడీపీ, వైసీపీ నేతలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. గురువారం ఉంగుటూరు గణపవరంలో పవన్‌కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన కార్యకర్తలను టీడీపీ, వైసీపీ నేతలు బెదిరిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే కాళ్లు విరగ్గొట్టి మూలకు కూర్చోబెడతాం. డబ్బుంటే ఎన్నికల్లో గెలవగలము అని అనుకుంటే పొరపాటు. డబ్బులేని రాజకీయాలు తీసుకురావడమే జనసేన లక్ష్యం. జనసేన అధికారంలోకి రాగానే అగ్రకులాల పేదలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. దళితులకు జనసేన అండగా ఉంటుంది అని పవన్‌కల్యాణ్ భరోసా ఇచ్చారు. చింతమనేని ప్రభాకర్‌పై పవన్‌కల్యాణ్ విమర్శలు చేసిన విషయం తెలిసిందే. "గాలి రౌడీలు, ఆకు రౌడీలకు భయపడే వ్యక్తిని కాదు.



ఒక్క సైగ చేస్తే కాళ్ళు విరగ్గొట్టి కూర్చోబెడతారు...ఖబడ్దార్. 16 ఏళ్ల వయసులోనే ఆకు రౌడీలు, గాలి రౌడీలను తన్ని తగలేశా. 27 కేసులున్న వ్యక్తిని విప్‌గా ఎలా నియమించారు. ఇలాంటి వ్యక్తులను వెనుకేసుకొస్తున్న టీడీపీకి నేనెందుకు అండగా ఉండాలి. ప్రభాకర్ లాంటి వ్యక్తి సింగపూర్‌లో ఉంటే కర్రతో కొడతారు. సౌదీ అరేబియాలో అయితే తల తీసేస్తారు" అని చింతమ నేని ప్రభాకర్‌ను ఉద్దేశించి పవన్‌కల్యాణ్ తీవ్రమైన విమర్శలు చేశారు.

# 17వ వార్డులో పట్టణ వార్డు దర్శిని



జగ్గయ్యపేట-27సెప్టెంబర్18(ప్రజాపాలన):జగ్గయ్యపేట పట్టణములో 17వ వార్డులో ప్రభుత్వం నిర్వహించిన వార్డు దర్శినిలో అధికారులు,కళాకారులు పాల్గోన్నారు.వార్డులో ప్రజల య్నెక్క సమస్యలు తెలుసుకోవటమే కాకుండా ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు,స్ధానిక శాసనసభ్యులు శ్రీరాం.రాజగోపాల్(తాతయ్య) ప్రజలకు చేస్తున్న వివిధ పధకాల గురించి కళా ప్రదర్శన వై.రాంప్రసాద్ బ ృందం ద్వారా ప్రజలకి తెలియచేసారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణ నోడల్ అదికారి కెవియస్.రాంప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే వార్డు దర్శిని 17వార్డు వరకు జరిగాయని వార్డులో వస్తున్న శానిటేషన్,కరెంట్ సమస్యలను దగ్గరుండి పరిష్కరిస్తున్నామని,విద్యానగర్ వాలిపోయిన కరెంట్ పోల్స్ లను వెంటనే సరిచేసామని,పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం ముందస్తు గానే స్వచ్చతా సేవా కార్యక్రమం నిర్వహించి ప్రజలలో శుభ్రత పట్ల అవగాహన కల్పించామని,ఇప్పటికే ప్రభుత్వం యం.యల్.ఏ శ్రీరాం.రాజగోపాల్ చొరవతో కొన్ని ప్రాంతాలలో ఇళ్ళ పట్టాలను ఇవ్వగలిగామని తెలియచేసారు.ఈ నెల 17 వ తేది వరకు హౌసింగ్ బిల్లులు వారి వారి బ్యాంకు ఖాతాలలో జమైనట్లు తెలియచేసారు.అంగన్ వాడీ కేంద్రాలలో సీమంతాలు,అన్నప్రాసన్నలు,అక్షరాభ్యాసతలుపౌస్టికాహారం పై అవగాహన తదితర కార్యక్రమాలను నిర్వహించామని అదికారులు తెలియచేసారు.ఎగస్ట్రా డ్రైన్ లు,చెరువులో గుఱ్ఱపు డెక్క,వాటర్ టైమింగ్స్ విషయాలపై ఆయా శాఖలకు తెలియచేస్తామన్నారు.కలెక్టర్ మీటింగ్ లో జగ్గయ్యపేట వార్డు దర్శిని కార్యక్రమం బాగ ఉందని తెలియచేసిన్నట్లుగా నోడల్ ఆఫీసర్ కే.వి.యస్.రాంప్రసాద్ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో యం.కేశవరావు కౌన్సిలర్, రెవెన్యూ నుండి ఆర్.ఐ. రాధికరాణి,విఆర్ఓ జి.నారాయణ,మున్సిపల్ నుండి డి.ఇ శెషిదర్,ఏ.ఇ హనుమంతరావు,17వార్డు నోడల్ ఆఫీసర్ యు.నాగరాజు,అంగన్ వాడీ సూపర్ వేజర్ కే.వెంకట్రావమ్మ,టీచర్లు టి.రాజ్యలక్ష్మి,సఫీయాబేగం,పి.జ్యోతి,హెల్త్ నుండి కే.పద్మ,ఆశా కనకదుర్గా,మెప్మా నుండి టియంసి సుగుణ,సివో కవిత,ఆర్.పి బీమా.జ్యోతి,కళాకరుల వై.రాంప్రసాద్ టీమ్ తదితరులు పాల్గోన్నారు.

# సహకార బ్యాంక్ మొబైల్ ఏటియం ప్రారంభం



జగ్గయ్యపేట-27సెప్టెంబర్18(ప్రజాపాలన):క ృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ వారిచే నగదు రహిత లావాదేవీలు జరుపుకొనుటకుగాను బ్యాంక్ ఏర్పాటు చేసిన మొబైల్ ఏటియం ను జగ్గయ్యపేట స్ధానిక శాసన సభ్యులు శ్రీరాం.రాజగోపాల్(తాతయ్య) మొట్టమొదటిసారి జగ్గయ్యపేట లో మొబైల్ ఏటియం ను ప్రారంభించారు.ఈ కార్యక్రమములో బ్యాంక్ డిజియం యన్.రంగబాబు,బ్యాంక్ మేనేజర్ ఉదయ్ కుమార్,జగ్గయ్యపేట ఆర్ధిక అక్ష్యరాక్ష్యత కేంద్రం కౌన్సిలర్ గింజుపల్లి సుబ్బారావు మరియు బ్యాంక్ సిబ్బంది యు.హన్న, స్ధానిక ప్రజలు పాల్గొన్నారు.

# జగన్‌కు మద్దతుగా అశోక్ బాబు సంఘీభావ పాదయాత్ర

## టంగుటూరు నుంచి పాదయాత్రకు బయలుదేరిన వైసిపి నాయకులు



జరుగుమల్లి : ప్రజాపాలన : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ కొండేపి సమన్వయ కర్త వరికూటి అశోక్ బాబు మూడవ రోజు తలపెట్టిన పాదయాత్రకు మండలంలోని కె .బిట్రగుంట గ్రామంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలతో ఘన స్వాగతం పలికి పాదయాత్రకు అడుగడుగునా నీరాజనం పలికారు . పెద్ద సంఖ్యలో హాజరైన జనంతో అశోక్ బాబు పాదయాత్ర ఉత్సాహంగా కనిపించింది . రానున్న అసెంబ్లీ ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని జిల్లా నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో పోటీ చేసి గెలుపొంది కొండపి నియోజకవర్గాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటుగా జగన్ కు అందిస్తానని అన్నారు . మూడవ రోజు టంగుటూరు నుంచి బిట్రగుంట మీదుగా సింగరాయకొండ వరకు పాదయాత్ర కొనసాగింది .అనంతరం కందుకూరు రోడ్ సెంటర్లో భారీగా బహిరంగ సభ నిర్వహించడం జరిగింది . ఈ సభలో వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలను ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమంలో వరికూటి అశోక్ బాబు సతీమణి లక్ష్మీ , ఆరికట్ల వెంకటేశ్వర్లు , డాకా పిచ్చిరెడ్డి , మల్లికార్జున, పి .నాగేశ్వరరావు , ఆనం సత్యనారాయణరెడ్డి, ఆరు మండలాల కన్వీనర్లు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# వైద్యశిబిరాన్ని పర్యవేక్షించిన నల్లగట్ల

తిరువూరు: రాష్ట్ర వ్యాప్తంగా ప్రబలుతున్న విష జ్వరాలు కారణంగా గంపలగూడెం మండలం ఊటుకూరు గ్రామంలో ప్రభుత్వ వైద్యులు నిర్వహించిన వైద్య శిబిరాన్ని పర్యవేక్షించిన తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, ఎక్స్ ఎమ్మేల్యే నల్లగట్ల స్వామిదాస్. ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండలం టిడిపి అధ్యక్షుడు వీరారెడ్డి, జడ్‌పిటిసి కృష్ణారావు, బుచ్చిరామయ్య, బొల్లెపోగు నాగేశ్వరరావు, ఏయన్‌యంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు టిడిపి నాయకులు, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# సీసీ రోడ్లపై వాహనదారుల ఇబ్బందులు తొలగించాలి

తిరువూరు: తిరువూరు పట్టణంలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్లపై వాహనదారులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతూ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. శ్రీ వసుధ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు కమీషనర్‌ను కలసి సమస్యను వివరించారు. పలు ప్రధాన అంతర్గత రహదారులు, సుందరయ్య కాలనీ, భగత్ సింగ్ కాలనీ, తంగెళ్ళబీడు, జంట సినిమా హాళ్ల రోడ్, జన్మభూమి రోడ్, చింతల కాలనీ, ఇందిరా కాలనీ, రాజుపేట తదితర ప్రాంతాలలో సిసి రోడ్లు నిర్మించి జాయింట్లు కలుపుతూ తూరలు వేసి వాటిని పూడ్చాక పోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందలు పడుతున్నారనీ, ఒక్కొక్క సారి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. మురుగు నీరు పోయే దారి లేక నివాస గృహాల మధ్య రోజుల తరబడి నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని కమీషనర్‌కు వివరించారు. నగరపంచాయితీ అధికారులు వెంటనే స్పందించి సిసి రోడ్లకు ఇరువైపులా మార్జిన్‌లో గ్రావెల్ తోలించాలని, రహదారుల మధ్య తూరలు లేదా కల్వర్టల నిర్మాణం చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. డ్రైనేటీల నిర్మాణం త్వరితగతిన ప్రారంభించాలి.

# ట్రై సైకిల్స్‌ను అందజేస్తున్న నల్లగట్ల



తిరువూరు: గంపలగూడెం మండలం మేడూరు గ్రామంలో వికలాంగులైన కోలా సుందరరావు, బలుసుపాటి సూర్యలకు వికలాంగుల సంక్షేమం ద్వారా ట్రై సైకిల్‌ను అందిస్తున్న తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మేల్యే నల్లగట్ల స్వామిదాస్. ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండలం టిడిపి అధ్యక్షుడు వీరారెడ్డి, జడ్‌పిటిసి కృష్ణారావు, బుచ్చి రామయ్య, రామారావు, మండల టిడిపి నాయకులు, మేడూరు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ఆటోనగర్ బస్ టెర్మినల్‌లో జేబుదొంగల హల్‌చల్

## ఉన్నవి కోల్పోయి ఉసూరుమంటూ వెలుతున్న బాధితులు

విజయవాడ.సెప్టెంబర్27:విజయవాడ లో గల ఆటోనగర్ బస్ టెర్మినల్ లో జేబుదొంగల బెడద పెరిగి అనేకమంది తమవస్తువులు పొగుట్టుకుని బాధ తో బరువెక్కిన హ ృదయంతో వెళ్లిన తీరు మనసు తొలిసి వేస్తోందని పలువురు పేర్కొంటున్నారు.ప్రతి నిత్యం ఈ టర్మినల్ ద్వారా సిటీ బస్సులు గుడివాడ,మచిలీపట్నం నాన్ స్టాప్ బస్సులు,అవనిగడ్డ,భీమవరం, లతో పాటు పలు ప్రాంతాలకు ఈ టర్మినల్ ద్వారానే వెల్లుతున్నందున ఇక్కడ అధిక సంఖ్యలో ప్రయాణీకులు ప్రతి నిత్యం వుంటారు.రద్దీగా ఉన్న సమయాల్లో తిరిగి వెల్లే హడా విడిలో ఉన్న ప్రయాణీకులు బస్ కోసం ఎగపడటంతో ఇక జేబు దొంగలకు ఎక్కడ లేని పని దొరుకుతుంది. ఇలా ఎగబడే ప్రయాణీకులను దొంగలు టార్గెట్ చేసి సెల్ ఫోన్లు,నగదు,నగలు ఇంకా విలువైన పత్రాలు కూడా వీరిబారిన పడి కోల్పోవడం జరుగుతొందని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదమరిస్తే తమ కాష్ బాగ్ లు కూడాకొట్టేసే అవకాశాలున్నాయని కొందరు కండక్టర్ లు ఆందోళన చెందుతున్నారు కూడా.ఇంత రద్దీ వుండే ఈ బస్ స్టేషన్లో కనీసం కాదు కదా ఆప్రాంతంలో కూడా ఎవరూ పోలీసులు కనపడే అవకాశాలు లేవని,పైగా ఊరు కొత్త, గమ్యం చేరేందుకు ముందు ఉన్న ఆత ృత,పోలీసుస్టేషన్ ఎక్కడకు వెళ్లాలో తెలియని నిస్సహాయత,మొబైల్ పొగుట్టుకుని కనీసం స్వంత బంధువులతో మాట్లాడాలన్న,తమ దీనస్తితి చెప్పుకోవాలన్నా పేరు చూసి నొక్కటం అలవాటైన స్థితిలో ఒక్క నెంబర్ కూడా గుర్తుకు రాని దయనియస్థితి, ఇలా ఎన్నో సమస్యలతో ఉన్నవి పొగుట్టుకుని ఉసూరంటూ పొగట్టుకున్న ప్రయాణీకులు తిరిగివెళ్లటం చూసి ఎంతో బాధాకరంగా ఉంటుందని ఇలాంటి పరిస్థితిని చూసిన కొందరు సానుభూతి చూపిస్తున్నారు.

ఇంత రద్దీ వుండే ఈ టెర్మినల్ లో జేబుదొంగల వీర విహారం అక్కడ ఉన్న వారికి కొందరికి తెలిసే అవకాశమున్నది అయినప్పటికీ వారు పట్టనట్లు ఉంటారని ఆరోపిస్తున్నారు.ఒకటి రెండు రోజులు అక్కడ నిఘా వేస్తే దొంగలు,వారికి షెల్టర్ ఇచ్చిన వారు దొరికే అవకాశముందని పలువురు కోరుతున్నారు.ఇకనైనా ఇంతటి ముఖ్యమైన బస్ టెర్మినలో ఇలాంటి జేబుదొంగలను గుర్తించి వారు చేసిన దొంగతనాలు కనుక్కుని గతంలో పొగట్టుకున్న వారికి తిరిగి ఇప్పించే చర్యలు తీసుకుని,ఊరు కానీ ఊరు వచ్చి వున్నవి ఊడ్చుకు పోయి ఉసూరుమంటూ వెళ్లిన వారికి న్యాయం చెయ్యాలని,అందుకు జేబుదొంగలను,వారికి అక్కడ ఆశ్రయం ఇస్తున్నవారిని గుర్తించి,వారిని సరైన రీతిలో విచారిస్తే అన్ని కక్కుతారని పలువురు పేర్కొన్నారు.ఇకనైనా వెంటనే పోలిస్ అధికారులు స్పందించి ఆ టెర్మినల్ లో కనీసం రెండు షిఫ్ట్ లలో ఇద్దరు చొప్పున పోలీస్ లను నియమించి ఊరు కానీ ఊరు వచ్చి తమ ధన,వస్తు, మొబైల్ లతో పాటు ఇతర విలువైన వి దొంగిలించ కుండా చూడాలని పొగుట్టుకున్నవారు,ఇతర ప్రయాణీకులు పోలీస్ అధికారులను వేడుకుంటున్నారు.

# అన్నదాన కార్యక్రమం

వినుకొండ: మీ శ్రేయోభిలాషఇ స్వచ్ఛంద సేవా సంస్ధ ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలోని సెయింట్‌ఆన్స్ ఉషోదయ బదీరుల పాటశాల నందు గురువారం విద్యార్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంస్ధ సభ్యులు ముటుకుల శివకుమార్ మనవరాలు శ్రేష్ట మొదటి పుట్టినరోజును పురస్కరించుకొని తల్లిదండ్రులు ఎం.సుధీర్, సీతామాలక్ష్మి సమక్షంలో చేపట్టారు.

### అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడంలో

# టిడిపి ప్రభుత్వం విఫలమైంది

## వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్






చిలకలూరిపేట: (ప్రజా పాలన) సెప్టెంబర్ 27. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడంలో టిడిపి ప్రభుత్వం విఫలమైందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్ అన్నారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదురు సీమంధ్ర సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్షకు రాజశేఖర్ సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులు సుమారు 300 మంది చనిపోయారు. ఆత్మహత్యలు చేసుకున్నారు. మరికొంత మంది గుండెపోటుతో ఆస్పత్రులు పాలయ్యారు అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. న్యాయస్థానంలో విచారణ జాప్యం జరుగుతుంది. ఇప్పటికే రెండు సంస్థల వారు అగ్రిగోల్డ్ ఆస్తులను తీసుకుంటామని చెప్పి వెనక్కి వెళ్లిపోయారు దీంతో బాధితులకు న్యాయం జరగలేదని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్భాటాలకు, ధర్మ పోరాటాలకు వేల కోట్లు ఖర్చు పెట్టారు కానీ బాధితులకు న్యాయం చేయడంలో చొరవ చూపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర జేఏసి అధ్యక్షులు అల్లా బక్షు, వైసీపీ ప్రతిపక్ష నాయకులు నాయుడు వాసు, సుభాని, నిడమానూరు హనుమంతరావు, సాతులూరు కోటి, వర్మ నిరీక్షణ, సిపిఐ నాయకులు ఆరాధ్యుల రామక ృష్ణ, తో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

**అగ్రిగోల్డ్ బాధితులకు సంఘీభావం తెలిపిన నవతరం పార్టీ నాయకులు.**

అగ్రిగోల్డ్ బాధితులకు నవతరం పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను వేలం వేయించి బాధితులకు న్యాయం చేయడంలో సీఎం చంద్రబాబు విఫలమయ్యారని ధ్వజమెత్తారు. బాధితుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నవతరం పార్టీ నాయకులు వితలదేవుని గణేష్ కుమార్, సూర్య దేవర భువన్, చెన్న కేశవుల రాంబాబు, మంత్రు నాయక్ తో పాటు పలువురు నాయకులు అగ్రిగోల్డ్ బాధితులకు మద్దతుగా నిలిచారు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ ముగింపు సభ

త్రిపురాంతకం:సెప్టెంబరు27(ప్రజాపాలన)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దూపాడు నందు గురువారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథిగా మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి సిహెచ్. పి.వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో అందరూ సంతోషంగా జీవించటానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉపయోగపడుతుందన్నారు.విద్యార్థులకు ఏకాగ్రతతో విద్యాను అభ్యసించటానికి ఉపయోగపడుతుందన్నారు.కందుల ఓబుల్ రెడ్డి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ కె.గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ మారు మూల ప్రాంతం ల్లో విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా మంచి ఆరోగ్యం, జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యం. ఈ.ఓ. కె.టి.తులసి మల్లికార్జున నాయక్ మాజీ ఏ.యం.సి.చైర్మన్ కోట్ల సుబ్బారెడ్డి, దూపాడు మాజీ సర్పంచి అళ్ళ నాసరెడ్డి, బి.పాపయ్య, యస్.యం.సి చైర్మన్ నాసర్వలి,మార్కాపురం హైస్కూల్ హెచ్.యం.చంద్రశేఖర్ రెడ్డి ,మేడపి హెచ్. యం. బీమశేఖరావు, గొల్లపల్లి హైస్కూల్ హెచ్. యం. ఏ. సుబ్బారావు, ఉపాధ్యాయులు జాన్ సామ్యుల్,క ృష్ణమాచారి,శ్రీనివాస్, నరసింహారావు, రమేష్, సునీల్, సి.ఆర్. పి. శ్యామ్, మహబూబ్ బాష,విద్యార్థులకు పాల్గొన్నారు.






# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు

త్రిపురాంతకం:సెప్టెంబరు27(ప్రజాపాలన)త్రిపురాంతకం మండలంలోని పాత ముడివేముల గ్రామంలో ఉన్న యం.పి.యు.పి.స్కూలు నందు ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న యం.చెన్నమ్మ యస్. జి.టి.సెప్టెంబరు 5 తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల యం.ఈ.ఓ. తులసి మల్లికార్జున నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన చెన్నమ్మ కి పాఠశాల తరుపున గురువారం ఉదయం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాత ముడివేముల యం.పి.యు.పి. స్కూలు ప్రదానోప్రధానోపాధ్యాయుడు ఏ.బాల వెంకట కుమార్, ఉపాధ్యాయులు యస్. కె.కాలేషవలి,కె.సింథియాప్రైసి,ఉపాధ్యాయురాలు యల్. రమాదేవి, డి.నాగమణి, పాల్గొన్నారు.



## 50 బైక్ పాయింట్లకు చేరుకున్న క్విక్కర్ బైక్స్

విజయవాడ,సెప్టెంబర్27: భారతదేశపు అతిపెద్ద ప్రకటన ల ప్లాట్ ఫారం పై భారీస్థాయిలో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్న క్విక్కర్ ఆటోమొబైల్ విభాగంలో దేశంలో లోని 12 నగరాల్లో 50 బైక్ పాయింట్లకు చేరుకుందని సంస్థ బైక్స్ విభాగాదిపతి అతుల్ తెలిపారు. క్విక్కర్ బైక్స్ సహకారంతో ప్రజలు అన్ని రకాల మోటారు బైక్ లను గంటలోనే విక్రయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా బై బ్యాక్ హామీ ప్రయోజనం కూడా పొందుతూ బైక్ విలువలో 80 శాతం వరకు అందుకోగలరని తెలిపారు. పూణే,హైదరాబాద్, ఢిల్లీ,నాగపూర్,అహ్మదాబాద్, లక్నో, విజయవాడ,గుర్గావ్,జైపూర్,బారామతి, హుబ్లీ లోని బైక్ ఔత్సాహికులకు తమ బైకులు క్రయవిక్రయాలు లలో ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు తెలిపారు.ఆటోమొబైల్ విభాగంలో క్విక్కర్ ద్వారా దరకట్టి విక్రయించే వాహనాలు గత 18 నెలల్లో 5రెట్లు కన్నా ఎక్కువ వృద్ధి చెందిందని తెలిపారు. నెలకు 2.5 మిలియన్ల మంది తమ బైక్ పాయింట్లను సందర్శిస్తున్నారని పేర్కొన్నారు.

## నమశ్శివాయపురంలో గ్రామ దర్శిని కార్యక్రమం



ప్రజాపాలన న్యూస్ కురిచేడు 27.09.2018:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా కురిచేడు మండలంలోని నమశ్శివాయపురం గ్రామంలో గ్రామ దర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇ.ఓ.ఆర్.డి. కె.జి.యస్. రాజు గ్రామంలోని వీధులను, పాఠశాలలను పరిశీలించారు. పూడిక సమస్యలు ఉన్న మురుగు కాల్వలను పరిశీలించి పూడిక తీత పనులు చేపట్టారు. అలాగే గ్రామంలోని మంచి నీటి ట్యాంక్ను పరిశీలించి మంచినీటి సమస్యల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం మెను పరిశీలించి మధ్యాహ్న భోజన అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గురునాధం, డేటా ఆపరేటర్ కంభంపాటి బాబు, ఆశా కార్యకర్తలు, ఎ.ఎన్.యం.లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఎస్సై శ్రీనివాస్



బంటుమిల్లి,ప్రజాపాలన:- నిత్యం పలురకాల నేరగాళ్ల తో కేసులు, ఛేజింగ్ లు, ఎంక్వైరీ పేరిట బిజీ గా వుండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అలాంటి పరిస్థితుల్లో ఉండి కూడా మానవత్వం చాటిన బంటుమిల్లి ఎస్ ఐ కె శ్రీనివాస్. వివరాలలోకి వెళితే బంటుమిల్లి లో అచేతనం గా రోడ్డు పక్కన పడి ఉన్న రిటైర్డ్ ఉద్యోగురాలైన వ ృద్ధురాలిని కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ చేసి అప్పగించారు. బంటుమిల్లి లోని ఒక ప్రైవేట్ బ్యాంకు లో దిగువ స్థాయిలో పనిచేసి రిటైర్ అయిన వి. లక్ష్మి బంటుమిల్లి లోనే ఉంటుంది . గత ఐదు రోజులుగా మార్గదర్శి స్కూల్ సమీపంలో రోడ్డు పక్కనే ఎండకు ఎండి వానకు తడుస్తూ అచేతనంగా రోడ్డు పక్కనే పడి ఉంటుంది. విషయం తెలుసుకున్న బంటుమిల్లి ఎస్సై కె శ్రీనివాస్ వ ృద్ధురాలి కుటుంబ సభ్యుల గురించి ఆరా తీయగా. గురువారం మచిలీపట్నం లో ఉంటున్న కుమారుడు రమేష్ కు సమాచారం అందించి బంటుమిల్లి స్టేషన్కు పిలిపించారు తల్లి లక్ష్మి ని కుమారుడైన రమేష్ తో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. తల్లి కి వచ్చే పెన్షన్ సొమ్ముతో ఆవిడను జాగ్రత్తగా చూసుకోవాలని ఆమె కుమారుడికి కూడా సూచించారు. ఈ ఘటనపై మానవత్వం చాటిన బంటుమిల్లి ప్రజలు ఎస్సై శ్రీనివాస్ చేసిన పనికి హర్షం వ్యక్తం చేశారు.

## చైతన్య స్రవంతి ఆద్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు



వినుకొండ: దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంభానికి ఎక్కిన భారతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్ అని పట్టణ ఎస్సై కె.వెంకటేశ్వర్లు అన్నారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ ఐటిఐ కాలేజీలో భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా గాయత్రీ విద్యాసంస్థల డైరెక్టర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనా విధానాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. విద్యార్థులకు వ్యక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో గుమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుదర్శిని-వార్డు వికాసం కార్యక్రమం





వినుకొండ: పట్టణంలోని 1 నుండి 26 వార్డులలో నోడల్ అధికారులచే వార్డుదర్శిని-వార్డువికాసం కార్యక్రమము నిర్వహించారు. దీనిలో భాగంగా 10వ వార్డులో పర్యటించారు. కార్యక్రమానికి జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే జీ.వి.ఆంజనేయులు పాల్గొన్నారు. వార్డులో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులను సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వార్డులోని అంగన్‌వాడి, ప్రభుత్వ పాఠశాలలను,రేషన్ షాపులను సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమీరాషమీమ్‌ఖాన్, మున్సిపల్ కమీషనర్ వెంకటరామయ్య, ఆయా శాఖల అధికారులు, మెప్మా సిబ్బంది, సాధికార మిత్రలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయల్ యువర్ చైర్‌పర్సన్‌కు 27 ఫిర్యాదులు

స్ధానిక మున్సిపల్ పురపాలక సంఘం కార్యాలయం నందు గురువారం డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 27 మంది తమ సమస్యలను ఫోన్ ద్వారా మున్సిపల్ చైర్‌పర్సన్ సమీరాఖానమ్‌కు వివరించారు. పట్టణంలోని 24వ వార్డు నందు గల ఓబయ్య కాలనీలో నిర్మాణం చేపడుతున్న సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలంటూ ఎక్కువ ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకట రామయ్య, వార్డుమెంబర్లు, కోఆప్షన్ సభ్యులు, పురపాలక సంఘ అధికారులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం



స్వయంశక్తి-వినకొండ: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 27,28,29 తేదిలలో కర్నూలులో జరిగే రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని ప్రభుత్వ వైద్యశాల నర్సింగ్ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పిలుపు నిచ్చారు. దీనిలో భాగంగా గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల వాగ్దానములో ప్రకటించిన విధంగా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని, 2016 సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా నర్సింగ్ అధికారులకు అందరికి సమానవేతనం ఇవ్వాలని కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, స్టాఫ్ నర్సు విధానాన్ని తొలగించి నర్సింగ్ ఆఫీసర్‌గా గుర్తించాలని, నర్సింగ్ డాక్టరేట్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిబంధనలకు అనుగుణంగా ప్రమోషన్‌లు ఇవ్వాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లక్ష్మీరాజ్యం, మాణిక్యమ్మ, జ్యోతి కుమారి, సోమమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

ఒంగోలు : ప్రజాపాలన : జిల్లాలోనే 27న పర్యాటక అధికారి ఎం. నాగభూషణం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ ముగింపు వేడుకలు నృత్య ప్రదర్శనలతో ఆహుతులను అలరించాయి .గురువారం నాడు జిల్లాలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక వేడుకల సందర్భంగా ముఖ్య అతిథి డ్వామా పిడి పి .వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యాటక రంగంపై మక్కువ చూపించడంతో జిల్లా కలెక్టర్ శ్రీ వాడరేవు వినయ్చంద్ పర్యాటక రంగముప్మై ఈ జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సమన్వయ పరిచి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు .ఈ జిల్లాకు పర్యాటక రంగంలో మారుమూల ప్రాంతాల్లో టూరిస్టులు సందర్శించే పలు పల్లె గ్రామాల్లో పర్యాటకులను ఆహ్లాద పరిచే విధంగా జరుగుతుందని జిల్లా ప్రజలు అభివృద్ధి బాటలో తిసుకెళ్లేందుకు న కలెక్టర్ ను ఆయన కొనియాడారు . ఈ ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా కొత్తపట్నం బీచ్ కబాడీ పోటీల్లో ప్రథమ , ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన విజేతలకు జ్ఞాపికలు బహూకరించారు . ఈ సమావేశంలో పాల్గొన్న కళాకారులకు మరియు అధికారులకు జ్ఞాపికలు సేకరించినట్లు జిల్లా పర్యాటక అధికారి ఎం. నాగభూషణం తెలిపారు .ఈ పర్యాటక దినోత్సవ వేడుకల్లో వేడుకల్లో నళిని నృత్యానికేతన్ విద్యార్థులచే ప్రదర్శించిన భరత నాట్యం ,కూచిపూడి ,చింతా రమేష్ ,ఈటీవీ ప్రేమ, పాడుతా తీయగా విజేత సుగంధాని,డి.జె యాంకర్ మౌనిక, కాసుల కృష్ణంరాజు ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు .ఈ కార్యక్రమంలో సి.ఇ.ఓ స్టెప్ డాక్టర్ రవికుమార్ , హెచ్ఎం వెంకట్రావు ,డి.పి.ఆర్వో కె .నారాయణ రెడ్డి ,ఎ.పి.ఎం. ఐ.డి.సి ,ఇ.ఇ రవి తదితరులు పాల్గొన్నారు .

## జగన్ పాదయాత్రకు సంఘీభావం




పిట్టలవానిపాలెం (ప్రజాపాలన) వైఎస్ జగన్ పాదయాత్ర మూడు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావంగా కర్లపాలెం అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుంచి బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పాదయాత్రను పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి చందోలు వరకు కొనసాగింది అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పక్ష నాయకులు యొక్క అక్రమాలను అడ్డుకునేందుకు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అన్నారు అలాగే రాష్ట్రంలో అవినీతి అక్రమాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ గెలిపించుకోవాల నీ ఎమ్మెల్యే కోరారు స్వచ్ఛమైన పరిపాలన కావాలనుకుంటే వైసీపీని గెలిపించుకొని తీర్చాల్సిన దిగా ఎమ్మెల్యే పిలుపునిచ్చాడు ఈ క్రమంలోనే వైయస్ జగన్ మూడు వేల కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసి ప్రజల శ్రేయస్సుకోసం పాదయాత్రను కొనసాగిస్తారని అన్నారు అదేవిధంగా నియోజకవర్గంలో పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ వేలాది మంది ప్రజలు కార్యకర్తలు నాయకులు పాల్గొని తమ సమస్యల కోసం వైయస్ జగన్ అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర కొనసాగిస్తున్నారు అని అన్నారు చందోలు ప్రవేశించగా ఎమ్మెల్యేకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు.

## ఘనంగా గుర్రం జాషువా 124వ జయంతి వేడుకలు



దుర్గి, ప్రజాపాలన : మండల కేంద్రమైన దుర్గిలో బుధవారం చర్మనిపుణులు, చర్మకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పులిమెల నాగేశ్వరరావు ఏర్పాటు చేసిన మహాకవి గుర్రం జాషువా 124వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కళానిధి మాస్టార్ జి మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహితి చరిత్రలో అజరామరుడు గుర్రం జాషువా అని, పల్నాడు ప్రాంత నివాసి అయిన గుర్రం జాషువా తన కవితలలో సమత, మమత సాధన కై పరితపించే వారన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో పలువురు వక్తలు జాషువా రాసిన గ్రంథాలు, పద్యాలు, గీతాలను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కళానిధి మాస్టర్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సభకు ఎంఇఒ, డిప్యూటీ డిఇఒ గాదె రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. రమణ, తెలుగు లెక్చరర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మస్తాన్‌రావు, వై ఏడుకొండలు, లక్ష్మణకుమార్, రాంబాబు, జ్ఞానయ్య, గిరిజన సంఘ నాయకులు కోటానాయక్, సీనియర్ జర్నలిస్టు కోటా యోహాన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీల అభివృద్ధే టిడిపి ప్రధాన లక్ష్యం

మాచర్ల, ప్రజాపాలన : ఏపిలో సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని నియోజక వర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాల వారి అభివృద్ధికి వారి కాలనీలో సిసి రోడ్లు నిర్మాణం, మంచినీటి వసతి, ట్యాంకులు, పైపులైన్లు ఏర్పాటు, విద్యార్థులకు ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, లోన్లు, రైతులకు సబ్సిడి విత్తనాలు, ఎరువులు అందజేస్తున్న ఘనత సిఎం చంద్రబాబుదేనన్నారు. రాబోయే ఎన్నికలలో తెదేపా తప్పక విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కె శ్రీనివాసరెడ్డి, వేముల దుర్గ, కంభంపాటి అనిల్, రంగా సత్యం, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, జలీల్, సుభాని, మోహిన్, కౌన్సిలర్లు తదితరులున్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో ఎదగాలి

## రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం - కొల్లి బ్రహ్మయ్య



నరసరావుపేట, ప్రజాపాలన : రోటరి, రోటరాక్ట్, ఇన్నర్‌వీల్ క్లబల ఆధ్వర్యంలో స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో స్లో సైక్లింగ్ పోటీలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.పి. ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, శ్రీ కృష్ణచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ కొల్లి బ్రహ్మయ్య విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వలన శరీరంలోని అన్ని అవయవాలకు వ్యాయామం జరిగి మెదడు బాగా చురుకుగా పనిచేస్తుందన్నారు. విద్యను నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, చదువుతో సమానంగా క్రీడలలో ఎదగాలన్నారు. గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, క్రీడా మైదానాలు నిర్మించడం, యువతకు నిరుద్యోగభృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం చేస్తున్నారని ఈ అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలన్నారు. నరసరావుపేట రోటరి క్లబ్ సేవా కార్యక్రమాలలోనే కాకుండా విద్యార్థులలో ఉన్న ప్రతిభ వెలికితీయడం కోసం యువజన మహోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పాశం కృష్ణారావు, యూత్ సర్వీస్ డైరెక్టర్ కపలవాయి రమేష్ చంద్రదత్, రోటరి సభ్యులు ఎస్.కె. జిలానిమాలిక్, వెలంపల్లి కేశవరావు, డివిఎస్ఎన్.పున్నారావు, పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన 450 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి



పిట్లవానిపాలెం (ప్రజాపాలన): ఆర్టీసీ బస్సు ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని అల్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. అల్లూరుకు చెందిన నల్లూరి పోతురాజు, లక్ష్మి దంపతుల కుమారుడు సాయి శ్రీనాథ్ ఉదయం నిత్యవసర సరుకులు కొనుగోలు చేసుకొని సైకిల్ పై తిరిగి వస్తుండగా పాల కేంద్రం సమీపంలో పొన్నూరు నుంచి నిజాంపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. సాయి శ్రీనాథ్ రక్తస్రావంతో అక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు.

## అపస్మారక స్థితిలో ఉన్న ఆవుకు పునర్జన్మ: ప్లాస్టిక్ కవర్లు నిషేధించడంలో విఫలమవుతున్న అధికారులు



బాపట్ల (ప్రజాపాలన): పట్టణంలో అపస్మారక స్థితిలో ఉన్న ఆవుకు పునర్జన్మ లభించింది. వివరాల్లోకి వెళితే పాత బస్టాండ్ మున్సిపాలిటీ మరుగుదొడ్ల వద్ద రెండు రోజుల నుంచి అపస్మారక స్థితిలో ఆవు పడి ఉంది. దీనిని అక్కడ పండ్లు అమ్ముకునే నల్లమోతు హనుమంతరావు అనే వ్యక్తి గమనించి న్యాయవాది అయినటువంటి బండి రామ్మూర్తి నాయుడు కు తెలియచేసారు. ఆయన వెంటనే పశు వైద్యులు రామక్రిష్ణ ప్రసాద్ కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. స్పందించిన డాక్టర్ వెంటనే వైద్యులు రవిని పంపించారు. ఆయన గోవుకు వైద్యం అందించి గోవును రక్షించారు. వాటికి అవసరమైన మందులను రామ్మూర్తి నాయుడు సొంతంగా భరించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం వారు ప్లాస్టిక్ కవర్లను నిషేధించడంలో విఫలమవుతున్నారన్నారు. పశువులు కవర్లు తిని ఫుడ్ పాయిజన్ అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాస్టిక్ కవర్లను నిషేధం చేయాలని ఆయన కోరారు.

# ఇంటింటికీ తిరుగుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, ప్రజాపాలన : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర మూడు వేల కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గత మూడు రోజులుగా పట్టణంలో పాదయాత్ర చేస్తున్నారు. గురువారం 2,3 వార్డులలో పర్యటించి చిరు వ్యాపారులను, చేతి వృత్తులు వారితో కలసి మాట్లాడారు. ఆయా వ్యాపారాలు, చేతివృత్తుల వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కావాలి జగన్ - రావాలి జగన్ అంటూ కార్యకర్తల నినాదాలతో ఎమ్మెల్యే గోపిరెడ్డి వార్డుల్లోని ఇంటింటికీ తిరుగుతూ వైసీపీ చేపట్టిన పథకాలను గురించి వార్డుల్లోని ప్రజలకు వివరించారు. పార్టీ ప్రకటించిన నవరత్నాలు పథకాల కరపత్రాలను అందజేశారు. రానున్న ఎన్నికల్లో వైస్ జగన్ సీఎం అయితేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు ఎస్ఏ హనీఫ్, సుజాత పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్ కళాశాలకు రాష్ట్రస్థాయి అవార్డులు



నరసరావుపేట, ప్రజాపాలన : ఈ నెల 24న ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా అనంతపురంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ ప్రధానోత్సవంలో ఎస్ఎస్ఎన్ కళాశాల హిందీశాఖాధిపతి, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎ.సరళాదేవికి రాష్ట్రస్థాయి బెస్ట్ ఎన్ఎస్ఎస్ అవార్డు లభించగా, కళాశాల ఎన్ఎస్ఎస్-2 వాలంటీర్ గౌరీశాయి రాష్ట్రస్థాయి వాలంటీర్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రస్థాయి అవార్డులు సాధించిన వారిని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు అభినందించారు.

## విద్యార్థులు వివరాలను పరిశీలిస్తున్న సర్వ శిక్షా అభియాన్



నకరికల్లు, ప్రజాపాలన : గుంటూరు జిల్లా సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులు వివరాలు తప్పనిసరిగా సిఎస్‌సి వెబ్ సైట్‌లో నమోదు చేయాలని సర్వశిక్ష అభియాన్ మండల కో ఆర్డినేటర్ బత్తిని మల్లిఖార్జునరావు అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను పరిశీలించి విద్యార్థులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందే సదుపాయాలు కోసం రాబోవు కాలంలో విద్యార్థులు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్లు, మార్క్ ల వివరాలన్నీ ఈ ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవడం కోసం తప్పనిసరిగా అందరు విద్యార్థులు పేర్లను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పి టి.బక్కయ్య, ప్రధానోపాధ్యాయులు బి. గిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువత జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు




నరసరావుపేట, ప్రజాపాలన : యువతతో చెలగాటమాడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన చెల్లదని ఏఐవైఎఫ్ నాయకులు వైదన వెంకట్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో సర్దార్ భగత్‌సింగ్ 112వ జయంతి వేడుకల పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వాలు నేడు హామీని నెరవేర్చటంలో విఫలమయ్యాయన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి గుండాల హర్ష, గుండాల నాయుడు, వంకాయలపాటి రత్నం, దమ్ము లక్ష్మణ్, వై.బాజి, కుమార్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

## అగ్రిగోల్డ్ బాధితులు చంద్రబాబు ప్రభుత్వానికి

# ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలి

### ❖"జగన్"సీఎం అయితే 11 కోట్లు కేటాయిస్తారు
### ❖వైసీపీ సమన్వయకర్త విడుదల రజిని





చిలకలూరిపేట :(ప్రజా పాలన) సెప్టెంబర్ 27. అగ్రిగోల్డ్ బాధితులు చంద్రబాబు ప్రభుత్వానికి ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలని వైసీపీ సమన్వయకర్త విడుదల రజిని అన్నారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఎదురు సీమాంధ్ర సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రజని సంఘీభావం తెలిపారు. ఆమె మాట్లాడుతూ సిబిఐ విచారణలో అగ్రిగోల్డ్ ఆస్తులు నాలుగు వేల కోట్ల రూపాయలు ఉన్నాయని తేలింది, వారి ఆస్తులను వేలం నిర్వహించి బాధితులకు న్యాయం చేయలేదని ఆమె మండిపడ్డారు. రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి సీఎం అయితే అగ్రిగోల్డ్ బాధితులకు 11 కోట్లు కేటాయిస్తారని తెలిపారు. ఈ విషయం పలు సభలలో జగన్ చెప్పారని ఈ సందర్భంగా రజిని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో అగ్రిగోల్డ్ బాధితుల సత్తా ఏంటో చూపించాలన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో అగ్రిగోల్డ్ బాధితులు ఎంతమంది ఉన్నారు, వారి వివరాలు అడిగి తెలుసు కున్నారు. రాబోయే వైసిపి ప్రభుత్వంలో బాధితులకు తగిన న్యాయం జరుగుతుందని రజిని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బేరింగ్ మౌలాలి, దరియా వలి, కాట్రగడ్డ మస్తానావు, వీరారెడ్డి తో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# కుర్చీల బహూకరణ



వినుకొండ: మండలంలోని ఏనుగుపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు అషా-జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం చైర్స్, టేబుల్స్ బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంగ్లీష్ మీడియం బోధన జరుగుతున్న 1,2 తరగతులు ఆకర్షణీయంగా ఉండే విధంగా రంగులు, బొమ్మలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలకు గ్రామాభివృద్ధి కమిటీ తరుపున సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఆంగ్ల భాషలో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. అనంతరం సుమారు రూ. 70వేల విలువ గల చైర్స్, టేబుల్స్ అందించారు. కార్యక్రమంలో ఎంఈవో జప్రుల్లా, పెమ్మసాని నాగేశ్వరరావు, రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మాదినేని ఆంజనేయులు, మాదినేని సుబ్బారావు, పుల్లారావు, వేముల సత్యనారాయణ, ఎలీషా, మాదవి, రామాంజనేయరెడ్డి, శ్రీదేవి, సువర్చలా కుమారి, స్వరూప, మాధవీలత, ఆసియా, ఏసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నియామక పత్రాల అందజేత



వినుకొండ: పట్టణంలో జిల్లా ఆర్యవైశ్య సంఘంలో నూతనంగా 2018-20 సంవత్సరంకు కొత్త సభ్యులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘంలో నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలను అందించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా రెడ్డి నగేష్‌బాబు, కార్యవర్గ సభ్యులకు మోటుపోతుల అమర్‌నాథ్, ఆలపాటి లక్ష్మీనారాయణ, గోళ్ళ మస్తాన్‌రావు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వైస్ చైర్మన్ అన్నా మల్లిఖార్జునరావు, పొట్టి శ్రీరాములు వర్ధంతి కమిటీ వైస్ చైర్మన్ పువ్వాడ నాగేశ్వరరావు, మెంబర్ షిప్ కమిటీ వైస్ చైర్మన్ చీమకుర్తి సురేష్, కార్యవర్గ సభ్యులు పులిపాటి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. వీరికి నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో మేడం రమేష్, ఎఎంసి వైస్ చైర్మన్ సన్నిశెట్టి లక్ష్మీనారాయణ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మద్ది శ్రీనివాసరావు, కోశాధికారి బెల్లంకొండ లక్ష్మీప్రసాద్, పువ్వాడ రామకృష్ణప్రసాద్, రెడ్డి శంకరరావు, చిన్న ఐరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎపి సిఎం కప్ జిల్లా 1,3 ర్యాంకులు సాధించిన కృష్ణవేణి టాలెంట్‌స్కూలు విద్యార్థులు



మాచర్ల, ప్రజాపాలన : స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు, క్విజ్ పోటీలలో ఉత్తమంగా ప్రతిభ చూపేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని ప్రిన్సిపాల్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి సిఎం కప్ జిల్లా 1,3 ర్యాంకులు కృష్ణవేణి టాలెంట్‌స్కూలు విద్యార్థులు సాధించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చిలకలూరి పేటలో జరిగిన జిల్లా స్థాయి పోటీలో పాల్గొని జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో జె శ్రీవిద్య, మూడవ స్థానంలో నివేదితా బాయి సాధించారన్నారు. రాష్ట్ర స్థాయి చెస్‌కు ఎంపికయ్యారన్నారు. వీరిని మున్సిపల్ కమీషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలను అందించాలి- కలెక్టర్ వినయ్ చంద్

విజయవాడ:జిల్లాలో పారిశ్రామికవేత్తలు నెలకొల్పిన పరిశ్రమలకు 336 యూనిట్లకు గాను రూ.12 కోట్ల 30 లక్షలు పారిశ్రామిక రాయితీలు చేసినట్లు జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి (డి ఐ పి సి) సమావేశంలో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెట్టుబడి రాయితీ క్రింద 30 క్లయిమ్ లకుగాను రూ.6కోట్ల 15 లక్షలు పావలా వడ్డీ క్రింద రూ.3 కోట్ల 20 లక్షల లు, విద్యుత్ రాయితీ క్రింద రూ.2 కోట్ల 40 లక్షల లు, పన్ను రాయితీ క్రింద రూ.44 లక్షలు , స్టాంప్ డ్యూటీ క్రింద రీయింబర్స్ మెంట్ రూ.8 లక్షల 30 వేలు వివిధ పరిశ్రమలకు రాయితీ లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన పెండింగులో ఉన్నటువంటి క్లెయిమ్ లను అక్టోబర్ 10వ తేదీ లోపుగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆయన డి ఐ పి సీ సభ్యులకు సూచించారు.ఇప్పటివరకు 7 వేల క్లెయిమ్ లకు సంబంధించి వివిధ రాయితీల క్రింద రూ.2 వందల కోట్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.జిల్లా పరిశ్రమల శాఖ యంత్రాంగం మొత్తం క్లెయిమ్ ల పరిష్కరంలో మరింత చొరవ చూపాలని ఆయన ఆదేశించారు. పారిశ్రామికవేత్తలు ఎన్నో కష్ట నష్టాల కోర్చి పరిశ్రమలు స్థాపిస్తున్నారని వారికి అందించే టువంటి ప్రోత్సాహకాలను జాప్యం చేయకుండా చూడాలని అన్నారు. తరచుగా జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశాలు నిర్వహించడం ద్వారానే ఈ ప్రగతి సాధ్యమైనదని క్లెయిమ్ అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించినందుకు సభ్యులను ఆయన అభినందించి ఉమ్మడి క ృషి ద్వారానే ఇది సాధ్యమైనది అన్నారు.

# ఖైని, గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు



బాపట్ల(ప్రజాపాలన):ఖైని, గుట్కాలు పై నిషేధం ఉందని వాటిని అమ్మితే వ్యాపారుల పై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని డీఎస్పీ గంగాధరం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలోని వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఖైని, గుట్కాలు అమ్ముతూ పట్టుబడితే వారి షాప్ సీజ్ చేసి వారిని అరెస్టు చేస్తామన్నారు. మనం ఎలా ఆరోగ్యంగా ఉండాలనుకొంటామో అలాగే ఎదుటి వారిని ఆరోగ్యంగా ఉంచాలని వాటిని నిషేధించటం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా అమ్మకాలు జరిపితే వారి పై పీడీ యాక్ట్ కింద షీట్లు ఓపెన్ చేస్తామన్నారు. రూరల్ సిఐ చిట్టెం కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏపీ లో బ్యాన్ అయిన గుట్కా , ఖైనీ లు అమ్మితే శిక్షార్హులు అవుతారన్నారు. గుట్కా, ఖైనిలు తిని ఎవరైనా అనారోగ్యం పాలు ఐతే మీరే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇక మీద ఎవ్వరు వీటిని అమ్మకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీ ఐ నాగేశ్వరావు,ఎస్ఐ అనిల్ కుమార్ రెడ్డి, సిబ్బంది, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.